ప్రత్యేక విజన్‌తో అభివృద్ధి

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక విజన్‌తో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పది గ్రామాలకు చెందిన మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సుదర్శన్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులని, వారి ఆశీస్సులు ఉన్నంత కాలం ఎదురులేదని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ మోతె కళావతిపద్మానాభరెడ్డి, జెడ్పీటీసీ కోమాండ్ల జయగోపాల్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు, నాయకులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆత్మీయ సమ్మేళనం

చెన్నారావుపేట : ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాదావత్ విజేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని కందిగడ్డ తండాలో నాయకుల సమావేశంలో ఆయన బుధవారం మాట్లాడారు. ఈ నెల 31న (శుక్రవారం)అమీనాబాద్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, గుగులోత్ స్వామి, కృష్ణ, జాన్, ప్రభాకర్ ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి సమాయత్తం

గీసుకొండ : మండలంలో ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు సమాయత్తమవుతున్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి వచ్చే నెల 5 వరకు ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరగోని రాజ్‌కుమార్, చల్లా వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. దస్రుతండా సమీపంలోని రచన కన్వెన్షన్ హాల్‌లో ఖరారు చేసిన తేదీల్లో గ్రామాల వారిగా ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల వారు, ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలని వారు కోరారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి

● మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాధవరెడ్డి

నెక్కొండ : నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని సూరిపల్లి, చిన్నకొర్పోల్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి మాధవరెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీకేజీ వ్యవహారం జరిగిందని మండిపడ్డారు. ఈ లీకేజీలతో సంబంధమున్న రాజకీయ పెద్దలను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలకు ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ రాజ్యం కోసం రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, బక్కి అశోక్, పాల్వాయి శ్రీనివాస్, పెండ్యాల హరిప్రసాద్, ఈదునూరి సాయి కృష్ణ, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, మాదాటి శారద, మందుల కవిరాజు, గంట దయాకర్ రెడ్డి, బొడ్డుపల్లి యాకయ్య, కునుసోత్ శ్రీనివాస్, బానోత్ హరిలాల్, పులి శ్రీనివాస్, బొడ్డుపల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

లింగగిరిలో జోడో యాత్ర..

చెన్నారావుపేట : రాహుల్‌గాంధీ లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేసి మోదీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం రాత్రి లింగగిరి గ్రామంలో జోడో యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, ప్రజలు పూలవర్షం కురిపిస్తు మంగళహారతులతో స్వాగతం పలికారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన గుగులోత్ జయరాం, నూనావత్ భిక్షపతి, మెడబోయిన శ్రీను మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ నాయకులు, భూక్యా గోపాల్‌నాయక్, మొగిళి వెంకట్‌రెడ్డి, మంద యాకయ్య, నన్నెబోయిన రమేష్, మాదారపు భాస్కర్, రమేష్, సిద్దన రమేష్, రూపిక శ్రావణ్, బండి హరీష్ నాయకులు ఉన్నారు.

క్లుప్తంగా

హైపోక్లోరైట్ స్ప్రే చేయాలి

నల్లబెల్లి : పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో సోడియం హైపో క్లోరైట్ ద్రావణం పిచికారీ చేయాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ మేరకు మండలంలోని రుద్రగూడెం హైస్కూల్‌ను బుధవారం ఆయన సందర్శించారు. పరీక్ష నిర్వహించే తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను నిరంతరం శుభ్రం చేయించాలని, విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి పద్మనాభ స్వామి, మల్టీపర్పస్ వర్కర్స్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



రాయపర్తి : మండలంలోని పెర్కవేడుకు చెందిన లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల తారశ్రీరాజబాబు, పూస మధు, కాంచనపల్లి వనజారాణి, నిమ్మల రాజు, ఐలోని, మేరుగు రాజు పాల్గొన్నారు.

సంగెంలో..



సంగెం : విద్యుదాఘాతంతో చేయి కోల్పోయిన బాధిత యువకుడికి ప్రభుత్వం మంజూరు చేసిన ఎక్స్‌గ్రేషియా చెక్కును పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అందజేశారు. మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన తుర్పాటి మనోజ్ తిమ్మాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై చేయి కోల్పోయాడు. కాగా ఎమ్మెల్యే బుధవారం హనుమకొండలోని తన నివాసంలో రూ.2.80లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.

సర్వే త్వరగా పూర్తి చేయాలి

ఖానాపురం : పంట నష్టం సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అధికారులకు సూచించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమీక్ష ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వేను పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఓ బోగ శ్రీనివాస్, ఏఈఓలు సంతోష్, నాగరాణి, సంధ్య, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయినిపహాడ్ శివారు చంద్రుతండాకు చెందిన నూన్సావత్ రమేష్ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కాగా గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ సేవా సంఘం సభ్యులు బుధవారం రూ.5వేల ఆర్థికసాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు



నర్సంపేట/ఖానాపురం : నర్సంపేట పట్టణంలోని వివిధ కళాశాలల్లో, ఖానాపురం మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదువుకున్న విద్యార్థులకు బుధవారంతో పరీక్షలు ముగిశాయి. దీంతో హాస్టళ్ల నుంచి విద్యార్థులు ఇంటి దారి పట్టారు. పరీక్షలు ముగిసిన అనంతరం విద్యార్థులు తోటి స్నేహితులను కలుసుకుని ఆనందాలను పంచుకున్నారు. విడిపోతూ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

అవగాహన పెంచుకోవాలి



నర్సంపేట : విద్యార్థులు అవినీతి నిర్మూలన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 'అవినీతి రహిత సమాజం' అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ కలలు గన్న అవినీతి రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అవినీతి రహిత దేశంగా రూపుదిద్దడంలో తమవంతు కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి నాగనబోయిన రామస్వామి బుధవారం సాయంత్రం టిఫిన్ బాక్సు తీసుకుని రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో వరంగల్ వైపు వెళ్తున్న బైక్ అతడిని ఢీకొట్టింది. దీంతో అతడి ఎడమ కాలు విరిగిందని స్థానికులు తెలిపారు. చికిత్స నిమిత్తం రామస్వామిని ఆస్పత్రికి తరలించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



ఖానాపురం : పౌర హక్కులపై ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు



దుగ్గొండి: మాట్లాడుతున్న ఎస్సై నవీన్‌కుమార్

ఖానాపురం : గ్రామాల అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని డిప్యూటీ తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీఓ పసరగొండ రవి అన్నారు. ఈ మేరకు మండలంలోని అయోధ్యనగర్‌లో బుధవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. దళితవాడల అభివృద్ధికి సైతం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, ఆర్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉష, ఉప సర్పంచ్ లింగమూర్తి పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి

దుగ్గొండి : మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు తమ కాలనీకి రావడం లేదని, నూతనంగా ట్యాంక్ నిర్మించి నీరు అందించాలని కాలనీ వాసులు అధికారులకు మొరపెట్టుకున్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామం ఇందిర కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కాలనీకి నీటి సౌకర్యం కల్పించడంతో పాటు కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నారు. అనంతరం ఎస్సై నవీన్‌కుమార్ మాట్లాడారు. కుల మతాల భేదం లేకుండా అందరూ కలిసి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఏఓ దయాకర్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు నమిండ్ల చిన్నస్వామి, సర్పంచ్ మమత, ఎంపీటీసీ నాగరబోయిన మమతామోహన్, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, రమేష్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లికి వినతి



మంత్రి దయాకర్‌రావుతో గట్టికల్ గ్రామస్తులు

రాయపర్తి : మండలంలోని గట్టికల్ గ్రామస్తులు బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసినట్లు తెలిపారు. గ్రామంలో పెద్దమ్మగుడి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించగా వెంటనే మంజూరు చేసినట్లు చెప్పారు. పెద్దమ్మగుడి నిర్మాణానికి రూ.5లక్షలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల వనజలక్ష్మీనారాయణ, మండల బీసీసెల్ అధ్యక్షుడు చెవ్వ కాశీనాథం, గ్రామపార్టీ అధ్యక్షుడు చిన్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు బుధవారం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, శాశ్వత మురుగు కాల్వలు నిర్మించాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పర్వతగిరి మండలంలోని దేవీలాల్‌తండాకు చెందిన దేవీలాల్ అత్త బుధవారం మృతిచెందారు. కాగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ తల్లి మృతి చెందగా కుటుంబీకులను పరామర్శించి సంతాపం తెలిపారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, ఎంపీపీ లూనావత్ కమలపంతులు, జెడ్పీటీసీ సింగ్‌లాల్, సర్వర్, రంగు కుమార్‌గౌడ్, రాములు పరామర్శించి సంతాపం తెలిపారు.

దుస్తుల పంపిణీ

చెన్నారావుపేట /నల్లబెల్లి : చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన జీపీ సిబ్బందికి బీజేపీ రాష్ట్ర నాయకుడు ఈజీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రబెల్లి మదన్‌మోహన్‌రావు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. అలాగే నల్లబెల్లి మండలంలోని పారిశుద్ధ్య కార్మికులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమ కారులు, బీజేపీ కార్యకర్తలకు సైతం దుస్తులు అందించారు.

టీడీపీ ఆవిర్భావ వేడుకలు

నర్సంపేట : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నర్సంపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అడుప నర్సింగరావు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని అంగడి సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బంక రవీందర్, వేములపెల్లి సూర్యప్రకాశ్, ఈదుల స్వామి, మల్లాడి వీరారెడ్డి, అల్లాడి వెంకటనారాయణ, కొక్కు జంపయ్య, కొక్కు అశోక్, కుక్కల సాంబయ్య, ఎండి.జానిమియా, గుండెబోయిన భిక్షపతి పాల్గొన్నారు.


చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండల కేంద్రంలో బుధవారం టీడీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి టీడీపీ జెండా ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి నారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు ఎండీ జానీమియా, గ్రామ పార్టీ అధ్యక్షుడు అడుప మహేష్, బిక్షపతి, కుక్కల సాంబయ్య, తొగరు రాజా తదితరులు ఉన్నారు.

ఆలయాల ముస్తాబు

ఖానాపురం : మండల వ్యాప్తంగా శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాల్లో ఏర్పాట్లను చేపట్టారు. కమిటీల ఆధ్వర్యంలో ఆలయాలను ముస్తాబు చేశారు. మండలంలోని రంగాపురం, అశోక్‌నగర్, ఖానాపురం, బుధరావుపేటతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాలను వేడుకలను సిద్ధమయ్యాయి.

దుమ్ములేస్తోంది.. పట్టించుకోరూ!



ఖానాపురం : మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. గతంలో మట్టిరోడ్డు ఉండటంతో గుంతలమయంగా మారి తీవ్ర ఇబ్బందులు ఏర్పడేది. కాగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడంతో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాణ్యత లోపంతో పనులు చేపట్టినట్లు ప్రజలు బాహాటంగానే ఆరోపించారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. పనులు పూర్తి చేయగా రోడ్డుపై మట్టి బాగా పేరుకుపోయింది. దీంతో అటువైపుగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాలపాలవుతున్నారు. సైడ్‌బర్మ్‌లు సైతం పోయకుండా నిర్లక్ష్యం చేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వెళ్తున్న క్రమంలో దుమ్ములేవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ పట్టించుకునే వారు లేకపోవడంతో వాహనదారులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డుపై మట్టి తొలగించి సైడ్‌బర్మ్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రైతులకు అవగాహన

గీసుకొండ : మండలంలోని మరియపురంలో పురుగుల మందు తయారీ, పిచికారీపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వరంగల్ వ్యవసాయ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. పిచికారీ ఏ మోతాదులో చేయాలో, చేసిన తర్వాత పాటించాల్సిన జాగ్రత్తలపై వివరించారు. సర్పంచ్ అల్లం బాలిరెడ్డి, అగ్రికల్చర్ బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ ఎరువులు వాడాలి

వరంగల్ (పర్వతగిరి) : రైతులు సేంద్రియ ఎరువులు వాడడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చని ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పీయూ మేనేజర్ టి.శ్రీధర్ సూచించారు. ఈ మేరకు మండలంలోని పెద్దతండాలో రైతులకు బుధవారం పురుగుల మందు పిచికారీ చేసేప్పుడు రక్షణ దుస్తులు ధరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యకర్తలు సైకిలాబ్‌బాబు, భద్రునాయక్, కోమల, కవిత, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి విరాళం

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారంలో హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్ బుధవారం రూ.లక్ష విరాళంగా అందించారు. గోలి రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరంగానికి జాతీయ అవార్డు

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గజవెల్లి శ్రీరంగం జాతీయ స్థాయి ఉగాది పురస్కారం, జాతీయ లెజెండ్ అవార్డు అందుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించి క్రాంతి జ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్‌పర్సన్ డాక్టర్ రజనిరుద్రమ అవార్డుకు ఎంపిక చేశారు. శ్రీరంగంను పలువురు అభినందించారు.

కేసు నమోదు

చెన్నారావుపేట : మండలంలోని తోపనగడ్డ తండాకు చెందిన బానోత్ సూర్య లింగగిరిలో తన పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో నెక్కొండ నుంచి గూడూరు వైపునకు కారుతో ఓ వ్యక్తి వేగంగా వస్తున్నాడు. తోపనగడ్డ తండా సమీపంలో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో సూర్య తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుడి సోదరుడు శంకర్ ఫిర్యాదు మేరకు బుధవారం డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



చెన్నారావుపేట: ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



దుగ్గొండి: నాచినపల్లిలో..



ఖానాపురం: అశోక్‌నగర్‌లో..

చెన్నారావుపేట : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్‌లు తప్పెట రమేష్, ఉప్పరి లక్ష్మీ, ఎంపీటీసీ రమ అన్నారు. ఈ మేరకు మండలంలోని చెన్నారావుపేట, లింగాపురం, పాపయ్యపేట, ధర్మతండా, అమృతండా, అమీనాబాద్, బాపునగర్ గ్రామాలలో బుధవారం పోషణ పక్వాడ్ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మంజుల, రాధ, హెచ్‌ఎం రజిని, లక్ష్మీ ప్రసన్న, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం ఇవ్వాలి

దుగ్గొండి : చిన్నారులకు పౌష్టికాహారం ఇస్తేనే వారు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఎదుగుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి అన్నారు. మండలంలోని నాచినపల్లిలో పోషణ్ అభియాన్‌లో భాగంగా బుధవారం బాలింతలు, గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మమత, ఏఎస్ఎం లలిత, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, రజిత, ఉమామహేశ్వరి, అరుణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ కస్తూర్బా బాలికల విద్యాలయంలో బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు భోజనానికి ముందు తప్పకుండా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ హేమలత, సర్పంచ్ గొర్రె కవిత, వైస్‌ఎంపీపీ ఉమారాణి, సూపర్‌వైజర్ మాధవి, ఎస్ఓ మేనక, అంగన్‌వాడీ సిబ్బంది విజయకుమారి, శమంతకమని, విజయ, పద్మ, రజిత, వీరలక్ష్మి, సుమలత, ఆశ వర్కర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

విస్తృత స్థాయి సమావేశాలు



కార్యకర్తలతో బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేట : రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలి. ప్రజలను చైతన్యం చేసి పార్టీని బలోపేతం చేయాలని జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అన్నారు. బుధవారం మండలంలోని బొక్కలగూడెం, కొత్తపల్లి, కడారిగూడెం గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్ ఆదేశాల్లో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి ఇంటింటా తిరుగుతూ అక్కడి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి, సిలువేరు కుమారస్వామి,గుజ్జ సంపత్‌రెడ్డి, యాదగిరి, ఆకుల నారాయణ, మంద సంపత్, అన్నమనేని ఉమాదేవి, యాకూబురెడ్డి, సూరారపు నిరంజన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి



రాయపర్తి : తిర్మలాయపల్లి కస్తూర్బాలో వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న రంగు కుమార్‌గౌడ్



ఖానాపురం: విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న రవికుమార్, ఉపాధ్యాయులు

రాయపర్తి : పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను ఎంచుకొని చదివి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తిర్మలాయపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. అలాగే తిర్మలాయపల్లిలో శ్రీనిధి, సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుశిక్షణ ముగింపులో భాగంగా మహిళలకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యసాధనకు కృషి చేయాలని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెదగాని సోమయ్యగౌడ్ కోరారు. బుధవారం మండలంలోని సన్నూరు గ్రామంలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, కంపాస్‌బాక్స్‌లను పంపిణీ చేశారు. భూక్యా భిక్షంనాయక్, ప్రధానోపాధ్యాయుడు చెడుపాక కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

ఖానాపురం : విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాసుల రవికుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని హైస్కూల్‌లో బుధవారం పదోతరగతి విద్యార్థులకు లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి, గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికతో ముందుకు సాగుతూ చదువుకోవాలన్నారు. ముందుగా పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ అశోక్, ఉపసర్పంచ్ యాకయ్య, ఉపాధ్యాయులు రవీందర్, సుదర్శనచారి, సుగుణాకర్‌రెడ్డి, రవీందర్, రవి, ప్రభాకర్, సౌజన్య, శ్రీధర్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



సంగెం : మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మధుకర్, కరస్పాండెంట్లు రాజు, చందర్‌రావు, ఉపాధ్యాయులు ల్గొన్నారు.

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని రోళ్లకల్ ఆర్‌డీఎఫ్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం, స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాములు, విద్యార్థులను అభినందించారు.